# SSC PUBLIC EXAMS - TELANGANA STATE
## MODEL PAPER-II

**Sub :** తెలుగు ప్రథమభాష **CLASS : X** **PAPER-I**

**Time : 2.45 Hours** **Max. Marks : 40**

సూచనలు :

1. మొదటి 15ని॥లు ప్రశ్నాపత్రం చదవండి, అర్థం చేసుకోండి.
2. పార్టు–ఎ కు సంబంధించిన సమాధానాలను జవాబు పత్రంలో రాయండి.
3. పార్టు–బిలో సమాధానాలను ఆయా ప్రశ్నలదగ్గర కేటాయించిన స్థలంలోనే రాయాలి. దీనిని 'పార్టు–ఎ' జవాబు పత్రంలో జతచేయాలి.

## Part-A

**I. స్వీయరచన (వ్యక్తీకరణ-సృజనాత్మకత)** **4x3=12**

**అ) ఈ క్రింది ప్రశ్నలకు ఐదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. "తెలంగాణ భాష సంస్కృతులకు మళ్ళీ ప్రాణం పోయాలె" అని పత్రికా సంపాదకులు అనడంలో ఆంతర్యమేమిటి?
2. "ఎవరి భాష వాళ్ళకు వినసొంపు" పాఠం ఆధారంగా మీరు గ్రహించిన విషయాలు తెలపండి?
3. పట్టణాలను "ఇనపెట్టెలు" అని అనడంలో కవి ఉద్దేశం ఏమిటి రాయండి?
4. సమాజంలో మూఢనమ్మకాలు పోవాలంటే ఏం చేయాలి?

**ఆ) క్రింది వానిలో ప్రతిభాగం నుండి తప్పని సరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాలలో సమాధానం రాయండి. 3x6=12**

5. కేశవస్వామి కథలను గురించి సీతారాం రాసిన వ్యాసం ఆధారంగా చర్చించి కేశవస్వామి హృదయం చార్‌మినార్ కథల్లో ప్రతిబించిదని నిరూపించండి?

(లేదా)

"నగర జీవితం యాంత్రిక జీవితం" అని చెప్పిన రచయిత ఉద్దేశాన్ని ఎలా సమర్థిస్తారు?

6. "కొత్త బాట" పాఠం ఆధారంగా ఆనాటి కాలంలోని ఆచారాలు ఎలా ఉండేవో విశ్లేషించండి?

(లేదా)

తెలంగాణమ్మున గడ్డిపోచయును సంధించెన్ కృపాణమ్ము అని దాశరథి ఎందుకన్నాడు?

7. సీతాదేవి గుణశీలాదులను వివరించండి?

(లేదా)

భారతీయ జీవన విధానానికి రామాయణం మార్గదర్శకమని ఎలా చెప్పగలరు?

## Part-B

**II. భాషాంషాలు (పదజాలం వ్యాకరణం). (10 మార్కులు)**

**అ) క్రింద పదాలను సొంత వాక్యాలలో రాయండి.**

1. ఆనందభాష్పాలు
2. నివాళులు

**ఆ) క్రింది వానికి సరైన సమాధానం గుర్తున (అ/ఆ/ఇ/ఈ) బ్రాకెట్లో రాయండి.** **16x$^1/_2$=8**

3. "బండ జింకలు" పదానికి అర్థం. ( )

అ) సింహాలు ఆ) పాములు ఇ) గబ్బిలాలు ఈ) తేళ్ళు

4. రాజు "కృపాణము"తో యుద్ధము చేసెను. ( )

అ) కోపం ఆ) కత్తి ఇ) భల్లము ఈ) బాణం

5. రండి "భుక్తిశాలకు" వెళ్ళి భోజనం చేద్దాం పదానికి అర్థం. ( )

అ) భోజనాలు ఆ) భోజనాల గది ఇ) భోజనాల శాల ఈ) వంటగది

6. "వక్రమునకు" పదానికి అర్థం. ( )

అ) ముఖము ఆ) నుదురు ఇ) ముక్కు ఈ) చెక్కిలి

7. "వెన్నెల" పదానికి సరికాని పదాన్ని గుర్తించండి. ( )

అ) జ్యోత్స్న ఆ) కౌముది ఇ) సూర్యుడు ఈ) చంద్రిక

8. "విప్రుడు" ఈ పదానికి పర్యాయ పదం ఏది? ( )

అ) బ్రహ్మణుడు, ద్విజుడు. ఆ) భూసురుడు, బాపడు

ఇ) ధరణిసురుడు,భూమిసురుడు ఈ) పైవన్నీ

9. "హాటకం" పదానికి పర్యాయ పదాలు ఏవి? ( )

అ) బంగారం, హొన్ను ఆ) వెండి,ఇత్తడి ఇ) స్వర్ణం,ఇత్తడి, ఈ) ఏదీకాదు.

10. "పురాగ" పదానికి పర్యాయ పదాలు ఏవి?

అ) కొన్ని కావల్సినవి ఆ) మొత్తం, అంతా ఇ) పూర్తిగా కొన్ని ఈ) ఏదీకాదు

11. "ఓగిరము" దీని ప్రకృతి పదం. ( )

అ) ఆశ్రమం ఆ) ఆహారం ఇ) ఆయాసం ఈ) ఏదీకాదు

12. "జోదులు" పదానికి ప్రకృతి పదం ఏది?

అ) జోదులు ఆ) యోధులు ఇ) జూదులు ఈ) జోకర్లు

13. "విజ్ఞానము" పదానికి వికృతి పదం ఏది? ( )

అ) విద్యానము ఆ) విన్నానము ఇ) విద్నానము ఈ) విగ్నానము

14. "అప్సరస" దీనికి వికృతి పదం ఏది? ( )

అ) అచ్చర ఆ) అనెఖరు ఇ) అన్నెర ఈ) అరుధంతి

15. "క్షేత్రము" అనే పదానికి నానార్థాలు ఏవి? ( )

అ) చోటు, పుణ్యస్థానం. భూమి ఆ) ఆశాశం, గాలి, శరీరం

ఇ) పుణ్యస్థానం, ఆకాశం, సంపద ఈ) చోటు, గాలి, దిక్కు

16. "అంబరం" కు నానార్థాలు గుర్తించండి? ( )

అ) వస్త్రము, ఆరాటం ఆ) ఆకాశం, దేశం ఇ) ది, నింగి ఈ) వస్త్రం, ఆకాశం

17. "నీరజభవుడు" వ్యుత్పత్యర్థం గుర్తిచండి. ( )

అ) విష్ణువు నాభి కమలము నుండి పుట్టినవాడు

ఆ) భూమిలో నుంచి పుట్టినవాడు

ఇ) తామర పద్మము నుండి పట్టినవాడు

ఈ) జలములో నుంచి పుట్టినవాడు

18. "త్రివిక్రముడు" పదానికి వ్యుత్పత్యర్ధం ఏది. ( )

అ) మూడు మాటలతో మూల్లోకాలను కొలిచినవాడు.

ఆ) మూడు చేతులతో మూల్లోకాలను కొలిచినవాడు.

ఇ) మూడు అడుగులతో మూల్లోకాలను కొలిచినవాడు

ఈ) ఏదీకాదు.